


# ఈకాలం

THE HONEST TELUGU DAILY





శనివారం 14-02-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :106 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల

## రేవంత్‌ను బలోపేతం చేస్తున్న ఫలితాలు !



తెలంగాణ పట్టణ పోరులో ఊహించినట్లుగానే కాంగ్రెస్ అధిక్యం చాటుకుంది. తాజాగా అందిన ఫలితాలను బట్టి ఆ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమైంది. వరుస ఎన్నికలతో తనకు తిరుగులేదని చాటుకుంది. మొన్నటి పంచాయితీ ఎన్నికలు, నేటి పట్టణ ఎన్నికలు, రెండు ఉప ఎన్నికల్లో గెలుపు ద్వారా సత్తా చాటింది. రేవంత్ నాయకత్వానికి ఇది బలమైన పునాదిగా నిలవనుంది. ఇకపోతే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న బిఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో ఇంకా సానుకూలత వ్యక్తం కావడం లేదు. ప్రజల్లో వారు చేసిన అవినీతి తాలూకు మరకలు చెరిగి పోవడం లేదు. ప్రజలు ఇంకా వారిని నమ్మేస్థితికి రాలేదనే చెప్పాలి. బావాబామ్మర్దులు పోటాపోటీగా ప్రచారం చేసినా బిఆర్ఎస్ నావను గట్టెక్కించలేక పోయారు. వారు రెండో స్థానంతోనే సరిపెట్టుకోక తప్పడం లేదు. అలాగని కాంగ్రెస్‌కు పోటీ ఇచ్చే స్థాయిలో ఈ రెండో స్థానం లేదు. అందరూ అనుకున్నట్లుగానే కరీంనగర్, నిజామాబాద్ కార్పోరేషన్లలో బిజెపి ఆధిక్యం ప్రదర్శించింది. ఇది కేవలం కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపి ధర్మపురి అర్వింద్‌ల వ్యక్తిగత ప్రతిభ తప్ప మరోటి కాదు. 2లో..




## శివరాత్రి 15 ఆదివారమే

### తేల్చి చెప్పిన పండితులు

పరమ శివుడి పవిత్రమైన పర్వదినం మహా శివరాత్రి. మహా శివరాత్రి రోజు ఉపవాసంతో జాగారం చేస్తే ఎంతో పుణ్యంగా భావిస్తారు హిందూవులు. ఈ ఏడాది పండుగ ఏ రోజు వచ్చింది.. 15వ తేదీనా.. 16వ తేదీనా.. ఆదివారమా.. సోమవారమా అనే సందేహం చాలా మందిలో వ్యక్తం అవుతుంది. అందరూ 15వ తేదీనే మహారాత్రి అంటున్నా.. 2లో..



## గుంటూరు నుంచి విజయవాడకు

### 6 గంటలా ప్రజలు నరకం అనుభవించాలా: చంద్రబాబు

అమరావతి: రాజకీయాల ముసుగులో నేతలే నేరాలు చేస్తే ఎలా అని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. మాజీ సీఎం జగన్, వైకాపా నేతలను ఉద్దేశించి అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీ నేత రోడ్డుపైకి వస్తున్నాడంటే ఏం జరుగుతుందోననే భయం ప్రజల్లో నెలకుంటోందన్నారు."ఎక్కడికి వెళ్లినా దౌర్జన్యం, రోడ్డంతా బ్లాక్ చేయడం వంటివి చేస్తున్నారు. గుంటూరు నుంచి విజయవాడ వెళ్లాలంటే ఆరు గంటలాఆ సమయంలో ప్రజలు నరకం అనుభవించాలాజాతీయ రహదారులపై సమావేశాలు పెట్టకూడదని స్పష్టమైన ఆదేశాలున్నా పట్టించుకోవడం లేదు.


2లో..

## కేంద్రం నిధులతో కరీంనగర్‌ను అభివృద్ధి చేస్తాం: బండి సంజయ్


2లో..

కరీంనగర్: అత్యధిక స్థానాల్లో గెలిపించి.. కరీంనగర్ ప్రజలు భాజపాపై గురుతర బాధ్యత పెట్టారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా అభ్యర్థులు అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్నారు.

## భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించాం: రామచందర్‌రావు

హైదరాబాద్: ఈ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. 2లో..



## పుర ఫలితాలు..

### గాంధీ భవన్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

- హైదరాబాద్ గాంధీభవన్.. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కిక్కిరిసి పోయింది.


2లో..

## అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం



2లో..

- భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం
- బిఆర్ఎస్‌పై మాట్లాడిన వారి నోళ్లు మూయించాం
- డబ్బు, మద్యంతో విజయం సాధించిన కాంగ్రెస్
- సింగరేణిలో అక్రమాలను బయటపెట్టగలిగాం
- 750 వార్డులతో 30శాతానికి పైగా గెలిచాం
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

# ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ



- బకాయిలపై అధికార, విపక్షాల పరస్పర విమర్శలు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ విపక్ష నేత బొత్స
- బొత్స తీరును తప్పు పట్టిన మంత్రి లోకేశ్
- నిరసనగా వైసిపి సభ్యుల వాకౌట్

ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ సాగింది. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరగింది. బకాయిలు చెల్లిచడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ విపక్ష వైసిపి సభ నుంచి వాకౌట్ చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అసత్యాలు మాట్లాడుతుందంటూ శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఫైర్‌అయ్యారు. తమకు వాకౌట్ చేయటం ఫ్యాషన్ అని కొందరు మాట్లాడుతున్నారని.. అది ఫ్యాషన్ కాదని, అలా చేస్తే అయినా కూటమి ప్రభుత్వంలో మార్పు వస్తుందని భావిస్తున్నామని తెలిపారు. తాము సమాధానాలు చెప్తే వినాలని.. అవాస్తవాలు మాట్లాడటం సరికాదన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రశ్నకి ప్రభుత్వం నుంచి సరైన సమాధ్నానం రాకాపోవడంతో సభ నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ అయ్యారు. మండలిలో వైసీపీ ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ 'రూ.8500 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలున్నాయి. ఇప్పటికి కేవలం రూ.700 కోట్లు మాత్రమే కూటమి ప్రభుత్వం చెల్లించింది. ఇంకా రూ.7800 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. 2లో..

## భారీ మెజారిటీ రావడం ఇదే మొదటిసారి: భట్టి, పొంగులేటి



హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించిన పట్టణ ప్రాంత ఓటర్లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను విశ్వసించారన్నందుకు ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలు గాలి కబుర్లు, కట్టు కథలు, ఉన్నది లేనట్టు లేనిది లేనట్టు ప్రచారం చేశాయని విమర్శించారు.

అన్ని అంశాలు గమనించిన ప్రజలు.. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారని వివరించారు. ఈ గెలుపుతో తమ ప్రభుత్వంపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. 116 మున్సిపాలిటీల్లో 83 చోట్ల స్పష్టమైన ఆధిక్యంతో కాంగ్రెస్ పార్టీ ముందుందన్నారు. స్వతంత్ర అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు వెల్లడించారు. సంపూర్ణ సమాచారంతో 90 నుంచి 94 స్థానాలు గెలువబోతున్నామని, గత రెండు.. మూడు దశాబ్దాల్లో ఇంత భారీ మెజారిటీ రావడం ఇదే మొదటిసారి అని ఆనందం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

# రేవంత్‌ను బలోపేతం చేస్తున్న ఫలితాలు !

## అసోంలో హిమంత హాలాహలం

సోషల్ మీడియా వివేక రాహిత్య ప్రమాణాల ప్రకారం చూసినా భారతీయ జనతా పార్టీ అసోం శాఖ ఎక్స్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసిన ఓ వీడియో నాగరిక విలువల మరింత భ్రష్టత్వానికి అద్దం పట్టింది. ఇరవై నాలుగు గంటల వ్యవధిలోనే తొలగించివేసిన ఆ వీడియోలో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఇద్దరు వ్యక్తుల (ఒకరు చిన్న టోపీ ధరించిన వ్యక్తి కాగా మరొకరు నిండు గడ్డంతో ఉన్న వ్యక్తి)పై ఎయిర్ రైఫిల్‌ను పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో గురిపెట్టి ఉన్న దృశ్యం కనిపిస్తుంది. బంగ్లాదేశీ ముస్లిం వలసకారులకు వ్యతిరేకంగాను, అసోం ప్రజల అస్తిత్వాన్ని కాపాడడమే లక్ష్యంగా ఆ వీడియోను రూపొందించినట్టు చెబుతున్నారు. అయితే అందులోని హింసాత్మక మతతత్వ దృశ్యాలను గమనిస్తే అంతకంటే కక్షపూరిత ప్రవర్తన మరొకటి ఉండదని స్పష్టమవుతుంది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన నాయకుడు ముస్లింలపై తుపాకీ గురిపెట్టడమనేది రాజ్యాంగ బాధ్యతల ఉల్లంఘనకు ఒక భయంకర ఉదాహరణ.

జిత్తులమారి నాయకుడు అయిన హిమంత అటువంటి వీడియో ఉన్న విషయం తన దృష్టికి రాలేదని అన్నారు. ఆయన వాదాన్ని అంగీకరించేవారు బహుశా ఎవరూ ఉండరు. బీజేపీ అసోం విభాగం స్వయంగా సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేసిన వీడియో అది. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఆ వీడియోను తొలగించే సమయానికి దాన్ని పదిలక్షల మందికి పైగా వీక్షించారు. హిమంత రాజకీయ వైఖరులు తెలిసినవారు ఆ వీడియో గురించి ఆశ్చర్యపోరు. ఇప్పటికి చాలా నెలలుగా 'మియా' (అసోంలో బెంగాలీ మాట్లాడే ముస్లింల గురించి మొరటుగా ప్రస్తావించే పదమది) లకు వ్యతిరేకంగా జరుగుతున్న ఒక విషపూరిత ప్రచారానికి హిమంత నాయకత్వం వహిస్తున్నారు. ఆర్థిక కార్యకలాపాల నుంచి 'మియా'లను బహిష్కరించాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. దుకాణదారులు, కూరగాయల విక్రేతలు, ఆటో రిక్షా డ్రైవర్లు మొదలైన వారందరినీ ఆర్థిక జీవనం నుంచి బహిష్కరించాలని ఆయన నిక్కచ్చిగా చెబుతున్నారు. ఇటువంటి వైఖరిని అనుసరిస్తున్నందుకు ఆయనేమీ విచారం వ్యక్తం చేయలేదు. ఎటువంటి సంజాయిషీలు ఇవ్వలేదు. అసోం సాంస్కృతిక--నాగరికతా విలువలను సంరక్షించుకునేందుకు 'మియా'ల బహిష్కరణ తప్పనిసరి అని ఆయన గట్టిగా వాదిస్తున్నారు.

ముస్లింలను నిందిస్తూ తాను నిరంతరమూ చేస్తోన్న వ్యాఖ్యలు, ప్రకటనలు మొదలైనవి ఎన్నికలలో లబ్ధి చేకూరుస్తాయని హిమంత విశ్వసిస్తున్నట్టుగా కనిపిస్తోంది. అధికార దుర్వినియోగంతో ముఖ్యమంత్రి, ఆయన కుటుంబమూ అపరిమితమైన ఆస్తులు సమకూర్చుకున్నారని కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. హిమంత రెచ్చగొడుతున్న మతతత్వ భావోద్రేకాలు ఆ ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడమే కాకుండా, వారి మధ్య మతపరమైన విభేదాలనూ సృష్టిస్తున్నాయి. 'బయటి వ్యక్తి'పై ఆగ్రహం, అసహ్యం అసోం సామాజిక జీవన రంగాలలో దశాబ్దాల నుంచీ భాగంగా ఉంటూ వస్తోంది. తమ గడ్డపై తమ సంఖ్య తగ్గిపోతుండడం, బెంగాలీ భాష మాట్లాడేవారి సంఖ్య పెరిగిపోతూ, తమపై వారు ఆధిపత్యం చలాయించడాన్ని అస్సామీ భాష మాట్లాడే ప్రజలు సహజంగానే సహించలేకపోతున్నారు. వారి నిరసనలకు తనుతాను ఒక లౌడ్ స్పీకర్‌గా నిలుపుకోవడంలో హిమంత సఫలమయ్యారు. అసోం జనాభాలో ముస్లింలు 38 శాతం మంది ఉన్నారు. ఈ కారణంగా జనాభాపరమైన మార్పులు, అస్సామీ సంస్కృతి మనుగడకు ఎదురవుతున్న సవాళ్ల విషయమై నిజమైన, ఊహాత్మక భయాందోళనలను రెచ్చగొట్టడం చాలా సులువు.

ఈ కారణంగానే సామాజిక మాధ్యమాలలో ప్రత్యక్షమైన ఆ విద్వేషపూరిత వీడియో సందేశం తీవ్ర స్థాయిలో సమస్యాత్మకమైంది. అసోం వెలుపల విద్వేష ప్రసంగంగా పరిగణన అవుతున్నది అసోంలో మాత్రం ఆ గడ్డ ప్రజల చారిత్రక, భాషాపరమైన, సాంస్కృతిక, ఆర్థిక హక్కులను కాపాడేందుకు ఉద్దేశించినది అవుతున్నది. ప్రస్తావిత వీడియో మైనారిటీలకు వ్యతిరేకంగా ఆగ్రహాన్ని రెచ్చగొట్టేదిగా కాకుండా నిత్య జీవితంలో రోజువారీ అనుభవాల ఆధారంగా ఏర్పడే రాజకీయ అవగాహనను ప్రతిబింబించేదిగా సమర్థనీయమవుతున్నది. 2002లో గుజరాత్ అల్లర్లను గుజరాతీ అస్మిత (ఆత్మగౌరవం)ను రక్షించేందుకు చెలరేగినవిగా అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ సమర్థించారు. ఇప్పుడు అసోం పరిణామాలలోనూ అటువంటి వైఖరే వ్యక్తమవుతోంది. అస్సామీ భాషా సంస్కృతులను సంరక్షించేందుకు రాజకీయ స్థాయిలో జరుగుతున్న ప్రయత్నాలలో భాగమే ఆ పరిణామాలు.

మరి ఆ వివాదాస్పద వీడియో వ్యవహారంపై బీజేపీ జాతీయ నాయకత్వం మౌనం వహించడంలో ఆశ్చర్యమేమీ లేదు. అంతర్జాతీయంగా మద్దతు పొందేందుకు 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్' అనే నినాదం ఉపయోగపడవచ్చుగానీ ఎన్నికలు జరగనున్న అసోంలో రాజకీయ లబ్ధిని సమకూర్చుకునేందుకే మతతత్వ భావోద్రేకాలను రెచ్చగొట్టడం అనివార్యమవుతోంది.

## కేంద్రం నిధులతో కరీంనగర్‌ను అభివృద్ధి చేస్తాం: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. భాజపా విజయం కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ ప్రజలు తమపై ఉంచిన బాధ్యతను స్వీకరిస్తున్నట్టు చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో కేంద్రం నుంచి నిధులు తెచ్చి కరీంనగర్‌ను అభివృద్ధి చేస్తామన్నారు.

"కరీంనగర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం లోపాయికారీ ఒప్పందం చేసుకున్నాయి. ఓటుకు రూ.7వేల నుంచి రూ.10వేల వరకు పంపిణీ చేశారు. కాంగ్రెస్, ఎంఐఎం మతం పేరుతో అల్లర్లు సృష్టించాలని చూశాయి. భాజపా అభ్యర్థులను ప్రలోభాలకు గురి చేసేందుకు రూ.50లక్షల నుంచి రూ.కోటి వరకు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. జీహెచ్‌ఎంసీని ఒవైసీ కుటుంబం, రేవంత్‌రెడ్డి అన్నదమ్ముల ఆస్తుల మాదిరిగా పంచుకున్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని మూడు కార్పొరేషన్లను కూడా భాజపా కైవసం చేసుకుంటుంది" అని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు.

మొదటిపేజీ తరువాయి

బిజెపి ఊదరగొడుతున్నట్లుగా ప్రజల్లో ఆ పార్టీకి ఇంకా పెద్దగా అవకాశం రాలేదని తెలుసుకోవాలి. చిల్లర ఉపన్యాసాలు మాని తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఏమైనా చేయాలన్న సంకల్పం ఆ పార్టీలో రావాలి. కేంద్రాన్ని ఒప్పించి ఓ నాలుగు అభివృద్ధి పనులను చేపడితే తప్ప బిజెపికి మనుగడ ఉండదు. ఇకపోతే అనూహ్య ఘటన ఒకటి చోటు చేసుకుంది. కుటుంబ పార్టీతో తెగదెంపులు చేసుకుని కొత్త పార్టీవైపు అడుగులు వేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అనూహ్యంగా దూసుకు వచ్చారు. ఓ అడుగు పడేలా చేశారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుతో పోటీకి దిగుతున్నట్లు ప్రకటించి రంగంలోకి దూకారు. ఆమె ప్రయత్నం ఫలించింది. గద్వాల జిల్లా వడ్డేపల్లిలో ఏకంగా పాగా వేశారు. ఇది ఆమె రాజకీయ పార్టీ ప్రయత్నాలకు పెద్ద విజయంగానే చూడాలి. ఇక రాజకీయాల విషయానికి వస్తే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపితం అవుతోంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మనుగడ సాగించడమే కాదు పటిష్టం అవుతోంది. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ ఇప్పుడు నగర, పట్టణ ఓటర్లలోనూ తన పట్టు నిలుపుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ విజయ పరంపర లోక్‌సభ ఎన్నికలు, రెండు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికల్లో విజయాల వరకు సాగింది. తాజాగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లోనూ అదేజోరు కొనసాగించింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు బుధవారం జరిగిన పోలింగ్ తరవాత శుక్రవారం చేపట్టిన కౌంటింగ్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగింపు స్పష్టంగా కనిపించింది. కరీంనగర్, నల్లగొండ, నిజాబాద్, పాలమూరు, ఉమ్మడి వరంగల్, మెదక్ జల్లాల్లోనూ దాదాపు ఎక్కువ పట్టణాల్లో విజయం కైవసం చేసుకుంది. కాంగ్రెస్ తరపున అన్నీ తానై ఎన్నికల పక్రియకు నేతృత్వం వహించిన సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో మరింత బలపడే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీయే ఆధిక్యతను కొనసాగించడం ద్వారా రేపటి మండల, జడ్పీల్లోనూ పట్టును కొనసాగిస్తుందన్న భరోసా ఏర్పడింది. నగరాలు, పట్టణాల్లోని ఓటరు ఆలోచన భిన్నంగా ఉంటుందనే విషయం గుర్తించిన సిఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అభివృద్ధిని తెరపైకి తెచ్చారు. మోడీకి గల్లీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. బిఆర్‌ఎస్ పాపాలను ఎండగట్టారు. ఇవన్నీ కూడా ఇంకా ప్రజల మదిలో చెదిరిపోలేదని తెలుసుకునే ఆయన ఈ తరహా ప్రచారంలో దూసుకు పోవడం కలిసివచ్చింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం అన్నది ప్రజలు కూడా గుర్తించారు. ఎందుకంటే అధికార పార్టీ అండవుంటే తప్ప అభివృద్ధి సాధ్యం కాదు. అందుకే ప్రజలు కూడా అధికార కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని అనుకోవాలి. నగర, పట్టణ ప్రాంతాల్లో పౌర సమస్యల్ని ప్రధానంగా చర్చకు తెచ్చి వారిని లోచించేలా కాంగ్రెస్ నేతలు పనిచేశారు. ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్‌ఎస్ పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది. ఈ పదేళ్లలో అప్పుల చేసిందే తప్ప అభివృద్ధి చేయలేదు. ఆస్తులు పెంచుకుందే తప్ప ప్రజలను ఆదుకోలేదు. లక్షల కోట్లు ఆస్తులు కూడబెట్టారని గ్రామస్థాయి వరకు ప్రజల్లో ఇంకా చర్చ సాగుతోంది. కాలికి చెప్పుల్లేని బిఆర్‌ఎస్ నేతలు బెంజ్ కారుల్లో తిరుగుతుంటే ప్రజలకు మండడం ఖాయం. అందుకే అసెంబ్లీ ఎన్నికలు మొదలు అన్ని ఎన్నికల్లోనూ వాతలు పెడుతూ వచ్చారు. పెద్దాయన ఇల్లు కదలలేని స్థితలో ఉన్నారు. అది కూడా పార్టీకి మైనస్‌గా మారింది. మున్సిపల్ ఎన్నికల్లో బిజీ ఉన్నానంటూ టెలిఫోన్ టాపింగ్' విచారణకు వ్యవధి కోరిన పార్టీ అధినేత కేసీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంపై దృష్టిపెట్టలేక పోయారు. అయితే అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి నిరంతరం ఎన్నికల్లో గెలుపుపైనే దృష్టి సారించారు. అమెరికాలో ఉన్నా, దిశా నిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి అన్నీ తానై ఎన్నికల బరువు బాధ్యత తీసుకున్నారు. స్వయంగా పలు జిల్లాలు పర్యటిస్తూ ఎన్నికల ప్రత్యక్ష-పరోక్ష ప్రచారంలో పాల్గొన్నారు. వనరుల్ని సమకూర్చారు. గెలుపు మంత్రం జపిస్తూ మంత్రుల్ని పురమా యించారు. మంత్రులకు లోక్‌సభ నియోజకవర్గాల వారిగా బాధ్యతలు అప్పగించి బాధ్యతలు అప్పగించారు. మంత్రులు తమకు అప్పగించిన బాధ్యతల్లో తలమునకలై ఉండేలా నిరంతరం పర్యవేక్షించారు. అటు బిజెపిని, ఇటు బిఆర్‌ఎస్‌ను ఏక కాలంలో విమర్శలు చేస్తూ ప్రజల్లో చర్చ సాగేలా చేయడంలో రేవంత్ విజయం సాధించారు. అదే ఇప్పుడు పుర ఎన్నికల్లో విజయానికి బాటలు వేసింది. అయితే ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్‌ఎస్ అక్కడక్కడా కొన్నచోట్ల విజయం సాధించినా, గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. అందుకేనేమో ఆ పార్టీ ఎన్నికల తెల్లారే కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని పిల్లి శాపనార్థాలు చేసింది. ఇక తమదే అధికారం అంటూ హుంకరిస్తున్న బీజేపీ ఆశించిన స్థాయి ప్రజా మద్దతును కూడగట్టలేకపోయింది. మొత్తంగా కాంగ్రెస్ తనకు తిరుగులేదని నిరూపించింది.

## శివరాత్రి 15 ఆదివారమే

మొదటిపేజీ తరువాయి

కొందరు మాత్రం 16వ తేదీ కదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. హిందూ మతంలో అత్యంత పవిత్ర పండుగల్లో ఒకటి అయిన మహాశివరాత్రి ఫిబ్రవరి 15వ తేదీ నాడు జరుపుకోవాలని పండితులు నిర్ణయించారు. చతుర్దశి తిథి ప్రారంభం: ఫిబ్రవరి 15 సాయంత్రం 5:04 గంటలకు ప్రారంభమై, తిథి ముగింపు: ఫిబ్రవరి 16 సాయంత్రం 5:34 గంటల వరకు ఉంటుంది. నిశిత కాల ముహూర్తం : ఫిబ్రవరి 15 12:09 నుండి 1:01 ఉంటుంది. హిందూ పండుగలను సాధారణంగా ఉదయ తిథి ..సూర్యోదయం.. ఆధారంగా జరుపుకున్నప్పటికీ, నిశిత కాలంలో చతుర్దశి వచ్చే రోజున మహాశివరాత్రిని జరుపుకుంటారు. ఈ నియమం ఆధారంగా, మహాశివరాత్రిని ఫిబ్రవరి 15న జరుపుకుంటారు. మహాశివరాత్రి రోజు అభిషేకం చేసేందుకు శుభ ముహూర్త సమయాలు మహాశివరాత్రి రోజు రాత్రి శివుని పూజకు అత్యంత పవిత్రమైన సమయం నిశిత కాలం అని పండితులు సూచిస్తున్నారు.

## ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ

మొదటిపేజీ తరువాయి

వైఎస్ జగన్ హయాంలో ఎప్పటి బకాయిలు అప్పుడే చెల్లించారు. కూటమి ప్రభుత్వం 8 విడతల బకాయి పెట్టింది' అని అన్నారు. మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ?'అసలు మేం బకాయిలు పెట్టలేదని వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెప్తున్నారు. ఏ క్వార్టర్ కు ఆ క్వార్టర్ చెల్లింపులు చేశామనడం అవాస్తవం. ఇప్పటి వరకు రూ.1859 కోట్లు చెల్లించాం. ఈ విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల బకాయిలు పూర్తిగా చెల్లించాం. కాలేజీలకు ఇప్పటికే చెల్లింపులు చేసిన విద్యార్థులకు వారి ఖాతాల్లోకి నగదు వేస్తాం. గతంలో కొన్ని తప్పుడు విధానాల్లో అప్పటి ప్రభుత్వం చెల్లింపులు చేసింది. అన్నింటినీ అధిగమించి ముందుకు వెళ్తున్నాం' అని చెప్పారు. విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ 'గత ప్రభుత్వ హయాంలో నాలుగు వేల కోట్లు బకాయి ఉందని చెప్పటం అవాస్తవం. ఎన్నికల కోడ్ రావటంతో ఒక్క క్వార్టర్ మాత్రమే బాకాయి పెట్టాం. అది కూడా అప్పటి ప్రతిపక్షం ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయటం వల్ల మాత్రమే పెండింగ్ పెట్టాల్సి వచ్చింది. అసలు ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు ఎప్పటిలోపు చెల్లిస్తారో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'విపక్షనేత బొత్స గత ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవని చెప్పిన దానిలో నిజం లేదు. మేము అన్నీ రికార్డుల ప్రకారమే మాట్లాడుతున్నాం. విద్యాశాఖ మంత్రిగా వాస్తవాలు చెప్పే హక్కు మాకుంది. గత ప్రభుత్వం 4064.59 కోట్లు బకాయలు పెట్టి వెళ్ళింది. నేను మాట్లాడిన దానికి అన్నీ ఆధారాలు సభ ముందు ఉంచుతాం అని అన్నారు.

## అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

మొదటిపేజీ తరువాయి

మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడాదారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు. బీఆర్ఎస్‌పై ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80-90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారులలు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ గెలిచిందే తప్ప నిజమైన విజయం కాదన్నారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా 30 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం 40 శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించామని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొంటామన్నారు. బీజేపీని నిలువరించేందుకు సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోరాడామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ సింగరేణి గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు.

## గుంటూరు నుంచి విజయవాడకు

### 6 గంటలా ప్రజలు నరకం అనుభవించాలా: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం సున్నితమైన సమస్య. దీనిపై ఎక్కువ మాట్లాడకూడదనుకున్నా. కొంతమంది కావాలనే భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. వేంకటేశ్వరస్వామి విషయంలో తెలిసి కానీ.. తెలియక కానీ తప్పు చేయను. నిద్ర రానప్పుడు ఆయన్ను తలచుకుంటే వచ్చేస్తుంది. రాష్ట్రంలోని అన్ని ఆలయాలను ప్రక్షాళన చేశాం.

హెరిటేజ్‌కు ఏం సంబంధం

తిరుమల లడ్డూ కల్తీకి.. హెరిటేజ్‌కు ఏం సంబంధంప్రభుత్వం నుంచి ఆ సంస్థ ఒక్క పైసా కూడా అడగలేదు. పత్రిక ఉంది కదా అని పెద్ద హెడ్‌లైన్లు పెడుతున్నారు. వాళ్ల ఉద్దేశం బ్రాండ్ దెబ్బతీయడమే. బ్రాండ్ డ్యామేజ్ చేస్తే హెరిటేజ్‌కు నష్టం వస్తుందనేది వాళ్ల భావన" అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించాం: రామచందర్‌రావు

మొదటిపేజీ తరువాయి

"ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచాం. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా 6 మున్సిపాలిటీల్లో భాజపా నిలిచింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లు కైవసం చేసుకోబోతున్నాం. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్‌లో మా పార్టీ అభ్యర్థులే ఛైర్మన్లు అవుతారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్రుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటాం. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భాజపా ఆశించిన మేరకే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదు. మొత్తం వార్డులు, డివిజన్లు కలిపి 350 సీట్లు గెలుస్తున్నాం. త్రిముఖ పోరులో భాజపాకు కొంత నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఒక డివిజన్, అశ్వారావుపేటలో ఒక వార్డు గెలిచాం. కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాలేదు.. అనేక చోట్ల హంగ్ వచ్చింది. తెలంగాణ ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు. భాజపాను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లీస్ కలిసి పని చేశాయి. అందుకే బీఆర్ఎస్ ఇన్ని సీట్లు గెలవగలిగింది. హంగ్ వచ్చిన చోట భాజపా ఎవ్వరికీ మద్దతు ఇవ్వదు. హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో భాజపా బలంగా ఉంది. తెలంగాణ ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారు. కచ్చితంగా అధికారంలోకి వస్తాం. మేం ఎవ్వరికీ మద్దతు ఇవ్వం. కానీ మాకు ఎవరైనా మద్దతు ఇస్తామంటే తీసుకుంటాం" అని రామచందర్‌రావు తెలిపారు.

## గాంధీ భవన్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ ఘన విజయం దిశగా దూసుకెళ్తుండటంతో ఆ పార్టీ కార్యకర్తలు, నేతలు ఉత్సహంతో సంబరాలు చేసుకుంటున్నారు. హైదరాబాద్ గాంధీభవన్.. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కిక్కిరిసి పోయింది. బాణసంచా కాల్చి, ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాహుల్ గాంధీకి మద్దతుగా నినాదాలతో గాంధీ భవన్ మార్మోగింది.

సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంపై పార్టీ శ్రేణులు ప్రశంసలు కురిపించారు. సీఎం, టీపీసీసీ అధ్యక్షుడి కృషి ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. జాతీయ నాయకత్వం అందించిన మార్గదర్శకత్వం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడిందని నినాదాలు చేశారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారని నేతలు వ్యాఖ్యానించారు. మున్సిపల్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఈ విజయాలు భవిష్యత్ ఎన్నికలకు బలమైన పునాది వేశాయన్నారు. పార్టీ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు, మెట్టు సాయికుమార్, రోహిన్ రెడ్డిలతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ సంబరాల్లో పాల్గొన్నారు.

## భారీ మెజారిటీ రావడం ఇదే మొదటిసారి: భట్టి, పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

ఐదు నగర పాలక సంస్థల్లో తాము గెలిచామన్న భట్టి, పొంగులేటి.. రెండు కార్పొరేషన్లలో హంగ్ ఏర్పడినట్లు వెల్లడించారు. ఇప్పటికైనా ప్రతి పక్షాలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

# అటవీ అక్రమాలపై చర్యలు చేపట్టండి..!

అనధికార రోడ్డు నిర్మాణాలు చేసి ఇసుక లారీల కోసం పచ్చని అడవిని ధ్వశీసం చేశారు టి ఎస్ ఎఫ్ డి సి చైర్మన్ పొదేం వీరయ్యకు పిర్యాదు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరులోని అటవీశాఖ అధికారులు ఇసుక ర్యాంపుల కోసం పచ్చని చెట్లను తొలగించి అక్రమంగా రోడ్డును నిర్మిచారు. ఇసుక బినామీలతో కుమ్మక్కు అయి ఇష్టానుసారంగా భారీ చెట్లు నరికి రోడ్డు నిర్మించారు. ఆదివాసీల కన్నతల్లి లాంటి అటవిని అడ్డగోలుగా నరికితే అటవీ అధికారులు మిన్నకుండటం ఆశ్చర్యంగా ఉందని తెలంగాణ అటవీశాఖ అభివృద్ధి చైర్మన్ పొదేం వీరయ్యకు రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజశుక్రవారం వినతిపత్రం అందజేశారు. పొదేం వీరయ్య గారిని ఉదయం పసరా



లో కలిసి వినతిపత్రం అందజేసి సమస్య వివరిస్తూ... పాత రహదారి అంటూ కోర్టుని, చట్టాన్ని సైతం పక్కదారి పట్టించి అక్రమానికి అటవీ అధికారులు మార్గం ఏర్పాటు చేశారు. ఇది ఆమోదయోగ్యం కానీ చర్య అన్నారు. నరికిన వేలాది చెట్లు గురించి గౌరవ న్యాయస్థానానికి చెప్పకుండా పక్కదారి పట్టించారని ఆరోపించారు. అనధికార రోడ్డు నిర్మాణాలు, పర్యావరణ ఉల్లంఘనలు చేసి అక్రమ మార్గంలో ఇసుక లారీల ద్వారా తరలిస్తున్నారని వివరించారు. అక్రమశీగా అడవిని నాశనం చేసి రహదారి నిర్మాణం చేశారని, చిన్నరాయగూడెం, కోడి ముత్తయ్య గుంపు మరియు ఇసుక ర్యాంపు ల కోసం మణుగూరు అటవీ డివిజన్ పరిధిలో, దాదాపు 5.కి.మీ పొడవు మరియు 30 అడుగుల వెడల్పు గల రిజర్వ్ ఫారెస్ట్ భూమిని చట్టవిరుద్ధంగా తొలగించారని వివరించారు. ఈ విషయం పై పలుమార్లు అటవీ అధికారులను కలిసినా స్పందన లేదని అటవీ పరిరక్షణ లో భాగంగా తమరు చొరవ చూపి బాధ్యులైన అటవీ అధికారులపై, వందలాది టేకు మరియు స్థానిక చెట్లను నరికివేశారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ అంశం పై రేణుక అక్షర మహిళా మండలి ఆద్వర్యంలో న్యాయ పోరాటానికి దిగనున్నట్లు వివరించారు. ఇసుక రవాణాతో తీవ్రమైన పర్యావరణ విధ్వంసంతో పాటు ప్రజారోగ్య సమస్యలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. అక్రమంగా అడవిని ధ్వశీసం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రేణుక అక్షర మహిళా మండలి ఫిర్యాదును స్వీకరించిన,తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ శ్రీ పోదేం వీరయ్య గారు ఆరోపణలు పై సమగ్ర విచారణ చేపట్టి తప్పు చేసిన అధికారుల పైన కఠిన చర్యలు తీసుకుంటమని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండీ షబానా, కోరి శ్యామల, దేరంగుల సుజాత, రెడ్డీబోయిన రేణుక, కన్నాపురం వసంత, కన్నాపురం శైలజ, లక్కిం శెట్టి హేమలత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు వేదికగా సైన్స్ ఫేర్-2026

**- మరియపురం సెయింట్ జాన్స్ హై స్కూల్‌లో 380 మంది విద్యార్థుల వినూత్న ప్రదర్శనలు**

సెయింట్ జాన్స్ హై స్కూల్ లో సైన్స్ ఫేర్--2026 ఘనంగా ప్రారంభమైంది. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం మరియపురం గ్రామంలో ఉన్న ఈ పాఠశాలలో ఫిబ్రవరి 12, 13 తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ సైన్స్ ప్రదర్శన విద్యార్థుల ప్రతిభకు వేదికగా మారింది. మొదటి రోజే మొత్తం 380 మంది విద్యార్థులు పాల్గొని 250కు పైగా శాస్త్రీయ నమూనాలు, ప్రాజెక్టులు ప్రదర్శించడం విశేషం. చిన్నారుల సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం సందర్శకులను ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి రవీందర్, గౌరవ అతిథిగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి విశ్వేశ్వర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్ ఫేర్‌ను ప్రారంభించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందితేనే సమాజ అభివృద్ధి సాధ్యమని వారు పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి, రోబోటిక్స్, అంతరిక్ష విజ్ఞానం, ఆరోగ్యం--పరిశుభ్రత అంశాలపై వినూత్న నమూనాలు



చూపరులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థి జశ్వంత్ రూపొందించిన "చంద్రయాన్--3" నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తల్లిదండ్రులు, సమీప పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించి విద్యార్థులను అభినందించారు. న్యాయనిర్ణేతలు ప్రతిభ ఆధారంగా విజేతలను ఎంపిక చేసి ట్రోఫీలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పాల్గొన్న అందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ఇచ్చారు. పాఠశాల కరస్పాండెంట్ ఫ్లేవియా డి'సిల్వా, ప్రధానోపాధ్యాయురాలు సౌజన్య పర్యవేక్షణలో, సైన్స్ టీచర్లు నాగరాణి, ఖాజా, కోఆర్డినేటర్లు అశోక్, సందీప్, శౌరి, ఉపాధ్యాయుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది. సైన్స్ పట్ల ఆసక్తి - భవిష్యత్ శాస్త్రవేత్తలకు తొలి అడుగు అని నిర్వాహకులు తెలిపారు.

# ఆర్మూర్ మున్సిపల్ 36 వార్డులో విజయం సాధించిన కౌన్సిలర్ సీట్లు దక్కించు కున్న అభ్యర్థులు

ఆర్మూర్ డివిజన్ మునిసిపల్ పరిధిలో రసవత్తరంగా కొన సాగిన మున్సిపల్ ఎన్నికల పోరు జోరు ఫలితాలు ఊహించని విదంగా మారాయి. మున్సిపల్ చైర్మన్ పీఠానికి ఊహించిన వ్యక్తి కాకుండా వేరే వారికి చేరేలా ఉంది. మొత్తం 36 స్థానాలకు గాను వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు కాంగ్రెస్ 19, బిజెపి 08, బిఆర్ఎస్ 05, ఇండిపెండెంట్ 04, ఎంఐఎం 01, గెలుపొందారు.

**ఆర్మూర్ మున్సిపల్ 36 వార్డులో విజయం సాధించిన అభ్యర్థులు:**




1. సురయ్య ఫాతిమా (స్వతంత్ర అభ్యర్థి),2. జగన్నాథ్ నాగేంద్ర (కాంగ్రెస్),3. యామాద్రి కవిత-భాస్కర్ (బిజెపి)4. సర్నెల్లి సృజన్ (కాంగ్రెస్)5. బండారి గీత ప్రసాద్ (కాంగ్రెస్)6. చెర్ల మమత గంగూలి గౌడ్ (కాంగ్రెస్)7. ఖాందేశ్ ప్రశాంత్ కుమార్ (బిజెపి)8. డిచ్పల్లి శారద (బిఆర్ఎస్)9. పోచంపాడు శ్రీనివాస్ (బిజెపి)10. నయీమ్ మహమ్మద్ (బి ఆర్ ఎస్)11. కాట్పల్లి వెంకట్ రెడ్డి (కాంగ్రెస్)12. తాటి నీలిమ - హనుమాన్లు (కాంగ్రెస్)13. కోడిగల మల్లయ్య (కాంగ్రెస్)14. షేక్ సైఫ్ - సోను (కాంగ్రెస్)15. గోనే లహరి (కాంగ్రెస్)16. దొండి కవిత- ఈశ్వర్ (బిజెపి)17. రెహమత్ ఉన్నిసా (బి ఆర్ ఎస్)18. చెంచు శ్రావణ్ (బిజెపి)19. దియా అగర్వాల్ (స్వాతంత్ర అభ్యర్థి)20. అరిఫా ఖనం (కాంగ్రెస్)21. బొల్లం అనూష (బిజెపి)22. హర్షది బేగం-జహీర్ అలీ (ఎంఐఎం పార్టీ)23. బొట్టు రాజు (బిజెపి)24. మేడిదల వెంకట్ గౌడ్ (రవి గౌడ్) (కాంగ్రెస్)25. గుణపాల భూపేందర్ (కాంగ్రెస్)26. జో శీను (కాంగ్రెస్) 27. సమీనా బేగం-ఇలియాస్ (స్వాతంత్ర అభ్యర్థి) 28. నజియా తాసిల్ అజీమ్ (బి.ఆర్.ఎస్) 29. బాత్ నాసే తిరుమల భారత్ గ్యాస్ సుమన్ (కాంగ్రెస్)30. గుంజల పృథ్వీ రాజ్ (బి ఆర్ ఎస్)31. బొప్పెన ప్రసాద్ (కాంగ్రెస్)32. బోచ్కార్ పాన్ శీను (బిజెపి)33. బోగడమీడి రాణి సుమన్ (కాంగ్రెస్)34. నర్మే నవీన్ (కాంగ్రెస్)35. సడక్ వినోద్ (కాంగ్రెస్) 36. బరడ్ గంగామణి (కాంగ్రెస్)

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే

**- ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని భరోసా**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన సోమ్లా గారి సతీమణి నిన్న రాత్రి అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న అచ్చంపేట స్థానిక



ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శుక్రవారం వారి స్వగ్రామానికి వచ్చి మృతదేహానికి నివాళులు అర్పించారు. సోమ్లా ప్రస్తుతం ప్రభుత్వ ఉపాధ్యాయునిగా బాధ్యతలు చేపడుతున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మాజీ ఎంపీపీ రామనాథం,రంగాపూర్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సరోజినీ నాయుడు జయంతి వేడుకలు

**- ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే ఘనంగా నిర్వహణ**

**- విద్యార్థులకు పోటీలు, ఉపాధ్యాయుల సన్మానం**



గంగాదేవిపల్లి స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం అబ్దుల్ రజాక్ అధ్యక్షతన, ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ కల్లూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి వ్యాసరచన, ప్రసంగం, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించగా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. అదే రోజున జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయులు శ్రీనివాసచార్య, స్వరూపరాణి, అనిత, రతన్ సింగ్, మాధురి, కుమారస్వామి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాఠశాల వేదికగా జరిగిన ఈ వేడుకలు విద్యార్థుల్లో భాషా నైపుణ్యాల అభివృద్ధికి తోడ్పడ్డాయని నిర్వాహకులు తెలిపారు.

## మహిళా సంఘం భవన నిర్మాణ పనులకు భూమి పూజ

**- రూ. 10 లక్షల నిధులు మంజూరు**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని కన్య తాండ గ్రామపంచాయతీలో మహిళా సంఘ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ సమైక్య మహిళా సంఘ భవన నిర్మాణ పనులకు కన్యాతాండ గ్రామ సర్పంచ్ కేతావత్ చందర్ నాయక్



గురువారం రోజు ఉదయం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చందర్ నాయక్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. అదేవిధంగా విద్య, వైద్య, మహిళ సంక్షేమం, పేదల గృహ నిర్మాణాల అవసరాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు డిప్యూటీ సర్పంచ్ మరియు వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాయల గండి ఉత్సవాలకు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న కు ఆహ్వానం

**- ఈనెల 21 నుంచి 25 వరకు బ్రహ్మోత్సవాలు**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ప్రజల మండలం రాయల బండిలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. స్వామివారి ఉత్సవాలు ఈనెల 21 నుంచి 25 వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ వేడుకలకు హాజరు కావాలని కోరుతూ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవ కమిటీ నాయకులు శుక్రవారం ఎమ్మెల్సీ గోరటి వెంకన్నను హైదరాబాదులో కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన గోరటి వెంకన్న ఉత్సవాలకు తప్పక హాజరు అవుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఉందా మల్లికార్జున్ మాల మహానాడు సంఘం నాయకులు ఎనుపోతుల అనిల్ మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫైనల్ మ్యాచ్ కి హాజరు కానున్నా ఎ.పి.పి.ఎల్ మేనేజింగ్ డైరెక్టర్

**- అన్ని సౌకర్యాలు కల్పించాలని కమిటీకి సూచనలు**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో రాజీవ్ ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జరుగుచున్న ఇండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ కు స్పాన్సర్డ్ బై అనుష ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత గౌ.. శ్రీ అండపల్లి జలంధర్ రెడ్డి రేపు జరుగు ఫైనల్ మ్యాచ్ ను తిలకించడానికి గౌరవ పెద్దలు ఎండపల్లి జలంధర్ రెడ్డి గారు మరియు స్థానిక శాసనసభ్యులు విచ్చేయుచున్నారు. కావున తిలకించు క్రీడాభిమానులకు మధ్యాహ్న



సమయంలో స్టేడియం ప్రాంగణంలో భోజన సౌకర్యం ఏర్పాటు చేయడమైనది. కావున నియోజకవర్గం క్రీడాభిమానులు అధిక సంఖ్యలోవచ్చి ఈ యొక్క ఫైనల్ మ్యాచ్ ను తిలకించడానికి విచ్చేయు గౌరవ శ్రీ అండపల్లి జలంధర్ రెడ్డి గారికి మరియు స్థానిక శాసన సభ్యులకు హర్షద్వానాలతో స్వాగతం పలుకుతారని ఈ కార్యక్రమము లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దామెర మండలం పసరగొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ



కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వేల్పుల రాజ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇటువంటి సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.10వ తరగతి బోర్డు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ,విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న శ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గండు ముఖేష్,పసరగొండ గ్రామ ఉపసర్పంచ్ మంద మనోజ్ కుమార్,వార్డ్ మెంబర్ చెక్క సతీష్, ప్రధానోపాధ్యాయులు మధుకర్ సామ్యూల్, ఉపాధ్యాయులు మొగిలి, రాజయ్య, ఈర్యా వేణుగోపాల్,నాగరాజు వేణుమాధవ్, శరత్ కుమార్,పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీశైలం వెళ్లే భక్తులకు ఊరట....

## 24 గంటలు ప్రయాణం

- భక్తుల రద్దీ దృష్ట్యా ఈ అధికారుల కీలక నిర్ణయం



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం అమ్రాబాద్ టైగర్ రిజర్వా పిలవబడే నల్లమల అటవీ అధికారులు మహాశివరాత్రి సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. శ్రీశైలం వెళ్లే భక్తుల రద్దీ దృష్ట్యా మన్ననూర్ మరియు బ్రహ్మగిరి చెక్ పోస్ట్ వద్ద అటవీ అధికారులు ఈరోజు నుంచి ఈ నెల 17వ తేదీ వరకు 24 గంటల పాటు వాహనాల రాకపోకలకు అనుమతి ఇస్తున్నట్లు అటవీ శాఖ ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ వినయ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. అడవిలోని జీవరాశులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అటవీ నిబంధనలు పాటిస్తూ శ్రీశైలం వెళ్లే ప్రయాణికులు అటవీశాఖ అధికారులకు సహకరించాలని ఫారెస్ట్ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రేవంత్ చంద్ర మరియు రేంజర్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్స్, బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర క్షేత్రంలో మహాశివరాత్రి వేడుకల ఏర్పాట్లు పూర్తి

- అంగరంగ వైభవంగా జరగనున్న స్వామి వారి కల్యాణోత్సవం



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామం నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో శ్రీశైలం ఉత్తరద్వారంగా పిలవబడే శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ మాధవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 8 గంటలకు యాగశాల ప్రవేశం, అర్ధరాత్రి ఏకాదశ రుద్రాభిషేకం మరియు స్వామివారి పల్లకి సేవలు జరగనున్నాయి. 16న స్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటి వసతి అలాగే భక్తుల రాకపోకలకు సంబంధించిన అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ మాధవరెడ్డి తో పాటు ఈవో మరియు ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ బయాలజిస్ట్ రవికాంత్ కు డాక్టరేట్

- తమిళనాడు భారతీదాసన్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమరాబాద్ టైగర్ రిజర్వులో బయాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న మంచిర్యాల రవికాంత్ గత ఎనిమిది సంవత్సరాల నుండి తెలంగాణ మరియు మహారాష్ట్ర సరిహద్దుల్లో గల రాబందుల యొక్క జనాభా వాటి స్థితిగతులు, ఆవాసం మరియు సంతానోత్పత్తి పై చేసిన పరిశోధనకు గాను తమిళనాడులోని ప్రముఖ భారతీదాసన్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ లభించిందని అధ్యాపకులు డాక్టర్ భాస్కరన్ తెలిపారు. ఈ విషయంపై రవికాంత్ మాట్లాడుతూ తనకు అండగా నిలిచిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన పరిశోధనకు సహకరించిన తెలంగాణ అటవీ శాఖ దళాధిపతి మరియు అటవీ శాఖ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎఫ్.ఓ రేవంత్ చంద్ర మరియు ఆటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ ఖేడ్ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ హవా

- కాంగ్రెస్ పార్టీ తోనే అభిరుద్ధి
- కాంగ్రెస్ పథకాలు, పాలనా మమల్ని గెలిపించాయి
- ఘన విజయం సాధించిన 9వ వార్డు
- కాంగ్రెస్ అభ్యర్థి బాణపురం రాజు ముదిరాజ్







నారణయాఖేడ్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ హవా.ఎవరి మద్దతు అవసరం లేకుండానే సొంతగా చైర్మన్ పీఠాలను కైవసం చేసుకోబుతున్న కాంగ్రెస్ పార్టీ. నారయణఖేడ్ మున్సిపాలిటీలో ఓటమి పాలైన బిజెబీ కౌన్సిలర్లు. కొత్తతరం అభ్యర్థులకు పట్టం కట్టిన పట్టణ ప్రజలు. నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే పెట్లోళ్ల సంజీవరెడ్డి మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ మరియు జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అజ్హరోద్దీన్ ర్యాలీ వలన సభల ప్రభావం కాంగ్రెస్ పార్టీ విజయానికి మాకు విజయసాంకేతనం మొదలయింది. ఈ ర్యాలీ లు సభలు మరింత దోహదపడిందని ప్రజలు అనుకుంటున్నారు. వీటన్నిటి మధ్యలో తళుక్కుమని మెరిసిన ఏ ఒక స్వతంత్ర అభ్యర్థి గెలవలేక పోయారు. అనంతరం నారాయణ ఖేడ్ తొమ్మిదవ అభ్యర్థి గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణపురం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి మున్సిపల్ పీఠం పై కాంగ్రెస్ జండా ఎగురవేస్తుందని ముందే ధీమా వ్యక్తం చేశాను అన్నారు. మున్సిపాలిటీ లో మన ఎమ్మెల్యే మంత్రి అయన సోదరులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి సుధాకర్ రెడ్డి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి సతీమణి అనుపమ ఆశీర్వాదంతో ఇంటి ఇంటి ప్రచారం తో వారి వివిధ వార్డుల్లో వరుస పర్యటనలు, చేయడం తో నన్ను గెలిపించాయి. ప్రచార కార్యక్రమాలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఈ ప్రచార కార్యక్రమాల్లో నారాయణ ఖేడ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల, పట్టణ అధ్యక్షులు, సీనియర్ నేతలు, కౌన్సిలర్ అభ్యర్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తూ ప్రతి వార్డులో కాంగ్రెస్ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లరు 9వ వార్డ్ ప్రచారం లో భాగంగా ఎమ్మెల్యే ఎంపీ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలే తమ విజయానికి ప్రధాన బలం అని అన్నారు. రైతులు, కార్మికులు, పేదలు, మధ్యతరగతి వర్గాల కోసం తీసుకున్న నిర్ణయాలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయని పేర్కొన్నారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని ప్రజలను కోరారు. అదేవిదంగా వివిధ వార్డుల్లో ప్రచార కార్యక్రమం లో నారాయణ ఖేడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదంకా మ్రోగడం ఖాయమని ధీమా వ్యక్తం చేయడం వాళ్ళ వలనే ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మక విజయం సాధించందని అన్నారు. ప్రచారంలో పాల్గొన్న యువత, కాంగ్రెస్ పార్టీ యువతకు ఉద్యోగాలు, విద్యా అవకాశాలు, స్వయం ఉపాధి పథకాల ద్వారా భవిష్యత్తుకు భరోసా ఇస్తోందని తెలిపారు. యువత అంతా కాంగ్రెస్ వెంటే నిలిచిందని, ఈ ఎన్నికల్లో పార్టీకి భారీ మెజారిటీ అందిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. మహిళలకు ఆర్థిక భద్రత, గౌరవం కల్పించే పథకాల వల్ల తమ జీవితాల్లో మార్పు వచ్చిందని తెలిపారు. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి మహిళలకు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో వుండి సేవ సేవా చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- భద్రతపై పోలీసుల హెచ్చరికలు
- రాత్రి పహారా, ఆకస్మిక తనిఖీలు ముమ్మరం




పరిసర ప్రాంతాల్లో ఇటీవల వరుస దొంగతనాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఇళ్లు, దుకాణాలు లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న చోరీలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా, రాత్రి పహారా చర్యలను ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు. డి.విశ్వేశ్వర్, గీసుగొండ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ప్రజల నిర్లక్ష్యం దొంగలకు అవకాశమిస్తోందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం కనీస భద్రతా చర్యలు పాటిస్తే చోరీలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ఇళ్లను ఖాళీగా వదిలి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా బలమైన తాళాలు వేయాలని, నగదు, బంగారం వంటి విలువైన వస్తువులను సురక్షిత ప్రదేశాల్లో భద్రపరచాలని సూచించారు. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వేసవి సెలవుల సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే వారు తమ ఇళ్లపై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసుకోవాలని, పొరుగువారు లేదా పరిచయస్తుల ద్వారా ఇంటిని చూసుకునేలా చూడాలని తెలిపారు. ఎక్కువ రోజులు బయటకు వెళ్లే వారు ముందుగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, ఇంటి తాళాలను అందరికీ తెలిసేలా దాచకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా భద్రత మరింత బలపడుతుందని తెలిపారు. ఇప్పటికే పోలీసులు ఆకస్మిక వాహన తనిఖీలు, నాకాబందీలు నిర్వహిస్తూ అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. "మీ భద్రతే మా బాధ్యత... ప్రజల సహకారమే మా బలం" అని పోలీసులు వెల్లడించారు.

## మహిళల కు ఉచిత కంప్యూటర్ శిక్షణ కు దరఖాస్తులు ఆహ్వానం





నిరుద్యోగ యువతి(మహిళలకు)ఉపాధికల్పించాలనే ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఉమెన్స్ కాలేజీ యన్టీఆర్ జిల్ల నందిగామ నందు 10వ,12 ం డిగ్రీ అపైన అర్హత కల్గిన అభ్యర్థులకు ప్రత్యేకంగా 2 నెలలు పాటు దోమస్తిక్ డేటా ఎంట్రీ కోర్సుకు మరియు 10వ అపైన అర్హత గల మహిళలకు ఉచిత శిక్షణ కొరకుతేదీ 20-02-2026 లోపుధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు ఈ కోర్సులకు ఎంపికైన విద్యార్థుల (మహిళలకు ) డేటా ఎంట్రీ కోర్సుల లో ప్రత్యేకశిక్షణ సౌకర్యం కల్పిస్తామని జిల్లా నైపుణ్యాభివృద్ధిఅధికారి ఎస్ . శ్రీనివాస రావు మరియు గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపల్ ఎమ్ రమేష్ బాబు తెలియజేశారు శిక్షణ అనంతరం ప్రముఖ్య సంస్థ లో ఉద్యోగావకాశాలు మరియు స్వయం ఉపాది అవకాశాలు కల్పిస్తామని తెలియజేశారు. కావున ఆ శక్తి కల్గిన అర్హత గల నిరుద్యోగ యువతి (మహిళలకు) తేదీ 20-02-2026 లోపు నమోదు చేసుకోవాలసిందిగా మరియు కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికేట్ అంద జేస్తామన్నారు కార్యక్రమంలోబాగంగా అభ్యర్థులు తమ తరగతి మార్కుల జాబితా ఆధార్ కార్డు ఈ మెయిల్ ఐడి మొబైల్ నెంబర్ తో గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఉమెన్స్ కాలేజీ నందిగామ నందుఉదయం 10:00 సంప్రదిచాలన్నారు పూర్తి వివరాలకు 8919951682 నంబరులతో సంప్రదించాలనిగవర్నమెంట్ పాలిటెక్నిక్ ఉమెన్స్ ప్రిన్సిపల్ ఎమ్ .రమేష్ మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్ . శ్రీనివాస రావు తెలియజేసారు

## కోహిర్ మున్సిపాలిటీలో వివిధ పార్టీ వారు గెలిచిన అభ్యర్థులు.




సంగారెడ్డి జిల్లా కోహీర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో మొత్తం 16వార్డ్ లకు గాను కాంగ్రెస్ పార్టీ 8వార్డు లలో, బి ఆర్ ఏస్ పార్టీ 5వార్డులలో, ఎం ఐ ఎం, బీజేపీ, ఇండిపెండెంట్ లు ఒక్కొక్కరు గెలుపొందారు

**గెలుపొందిన అభ్యర్థుల వివరాలు.**

1.అనసూయ కాంగ్రెస్ 2.సంపత్ కుమార్ బి ఆర్ ఏస్ 3.జాజుల శ్రీకాంత్ కాంగ్రెస్. 4.ఎం అశోక్ కాంగ్రెస్ 5.రాజేశ్వరి కాంగ్రెస్ 6.మొహమ్మద్ అహ్మద్ కాంగ్రెస్ 7.అబ్దుల్ హన్నాన్ కాంగ్రెస్ 8.మొహమ్మద్ రఫీ ఎం ఐ ఎం 9.ముద్దడి సుగుణ బీజేపీ 10.యాసీన్ బేగం కాంగ్రెస్ 11.కలిమ్ బి ఆర్ ఏస్ 12.శిరీష రాణి కాంగ్రెస్ 13.ఎం డి చాంద్ బి ఆర్ ఏస్ 14.సాబెరా బేగం ఇండిపెండెంట్ 15 సనా సిద్ధికి బి ఆర్ ఏస్ 16.ముస్కాన్ బి ఆర్ ఏస్. వివిధ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు గెలుపు పొందడం జరిగింది.

# 30వ డివిజన్ కౌండిన్య గౌడ్స్ అసోసియేషన్‌కు కొత్త కమిటీ

- ఐక్యతే బలం సంఘ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని నేతల హామీ



శ్రీ కౌండిన్య గౌడ్స్ అసోసియేషన్-- 30వ డివిజన్ కమిటీ ఎన్నికలు ఉత్సాహభరితంగా జరిగాయి. బాలసముద్రం--శ్రీనివాస్‌నగర్ పరిధిలో నిర్వహించిన సమావేశంలో సభ్యుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశ ప్రాంగణంలో సంఘబంధువుల హర్షధ్వానాలతో ఉత్సాహ వాతావరణం నెలకొంది. నూతన కమిటీ అధ్యక్షుడిగా దేశినేని సిద్దార్థ గౌడ్, ఉపాధ్యక్షుడిగా బత్తిని రాజయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పచ్చిమట్ల ఎల్లయ్య గౌడ్, సహాయ కార్యదర్శిగా బయ్యగొని కుమారస్వామి గౌడ్, కోశాధికారిగా బూర రాజు గౌడ్ ఎన్నికయ్యారు. ఈసీ సభ్యులుగా ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మూల ప్రవీణ్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికైన సభ్యులను కుల బాంధవులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. సంఘ ఐక్యత, సంక్షేమం, యువతకు మార్గదర్శకత్వం, సామాజిక సేవ కార్యక్రమాల విస్తరణకు కట్టుబడి పనిచేస్తామని నూతన కమిటీ ప్రతినిధులు హామీ ఇచ్చారు. సంఘ బలోపేతానికి అధ్యక్షుడు సిద్దార్థ గౌడ్‌తో పాటు పెద్దలు గత కొన్ని రోజులుగా ప్రతి సభ్యుడిని వ్యక్తిగతంగా సంప్రదించి అందరినీ ఒక తాటిపైకి తీసుకురావడంలో విశేష కృషి చేసినట్టు సభ్యులు పేర్కొన్నారు. "ఎవరికి ఏ కష్టం వచ్చినా సంఘం అండగా నిలుస్తుంది. ఐక్యంగా ముందుకు సాగితేనే అభివృద్ధి సాధ్యం" అని సభ్యులు స్పష్టం చేశారు. నూతన కమిటీకి హాజరైన బంధువులు శుభాకాంక్షలు తెలియజేశారు.

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149